Follow: @ANNTELUGU
31-07-2026

# మహా పత్రిక

ANN తెలుగు

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 208 పేజీలు-08 వెల-రూ.1

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## బస్ టికెట్‌తో పాటే ఆటో బుకింగ్


- టీజీఎస్ఆర్టీసీ సరికొత్త సేవలు
- ప్రయాణికుల కోసం 'ఫస్ట్ మైల్, లాస్ట్ మైల్' కనెక్టివిటీకి ఆర్టీసీ శ్రీకారం
- ఇంటి నుంచి బస్టాప్‌కు, బస్టాప్ నుంచి గమ్యానికి ఈ-ఆటో సేవలు

**హైదరాబాద్, మహా :** తెలంగాణలో ప్రజా రవాణాను మరింత సులభతరం చేసే దిశగా టీజీఎస్ఆర్టీసీ మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. బస్సు ప్రయాణికులకు ఇంటి నుంచి బస్ స్టాప్ వరకు, బస్సు దిగాక గమ్యస్థానం వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణాన్ని కొనసాగించేందుకు 'ఫస్ట్ మైల్ టు లాస్ట్ మైల్' కనెక్టివిటీ విధానాన్ని అమలు చేయనుంది. ఇందులో భాగంగా త్వరలోనే రాష్ట్రంలో ఎలక్ట్రిక్ ఆటోలను

మిగతా 2వ పేజీలో

టాప్ న్యూస్

## బీజేపీలోకి రాకుంటే చంపేస్తాం అంటున్నారు



- సీజేపీ చీఫ్ హాట్ కామెంట్స్
- విదేశీ నిధుల ఆరోపణలు నిజమైతే కేంద్ర భద్రతా వ్యవస్థ వైఫల్యమేనని వ్యాఖ్యలు

03

## జగన్ ములాఖత్ కు టైం షాక్



- రోడ్డుమార్గంలో వెళ్ళేసరికి ముగిసిన టైం

02

## మోదీ రాజీనామా లేఖ వైరల్



- ఫేక్ లేఖపై పిఐబి క్లారిటీ
- అధికారిక ధృవీకరణ లేకుండా నమ్మొద్దని సూచన

03



# 2034 వరకూ నేనే ముఖ్యమంత్రిగా ఉంటా

## సీఎం రేవంత్‌రెడ్డి



- విద్యాశాఖకు నేనెందుకు రాజీనామా చేయాలి?
- విద్యకోసం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధం
- ఏడాదికి 10 నుంచి 15 మంది టీచర్లను విదేశాలకు పంపిస్తా

**హైదరాబాద్, మహా :** విద్యావ్యవస్థ రాష్ట్రంలో బలపడిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలోనూ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యావ్యవస్థ ఉండాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని స్పష్టం చేశారు. గురువారం ఎంసీహెచ్ఆర్డీ లో ఫిన్‌లాండ్, జర్మనీ దేశాలలో పర్యటించి వచ్చిన ఉపాధ్యాయుల బృందంతో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 'టీచర్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పోజర్

మిగతా 2వ పేజీలో

# రియల్ మాఫియా అరాచకం..!

## ప్రభుత్వ భూమిని తెగనమ్మిన కేటుగాళ్లు..!



- 22-(ఎ) నిషేదిత జాబితాలో ఉన్న సర్కారు భూమి గల్లంతు..!
- సర్వే నంబర్లు 90, 91 లలో ప్రభుత్వ భూమి మాయం..!
- భూమి విలువ రూ.200 కోట్లకు పైమాటే ..!
- అదే బాటలో ప్రధాన రహదారిని మింగిన హోటల్ తులిప్స్...!
- హైడ్రాకు ఫిర్యాదు చేసిన స్థానికులు..!
- అన్నీ సవ్యంగానే ఉన్నాయంటూ దాటవేసిన హైడ్రా...!
- ప్రభుత్వ భూమికి ఎన్ఓసి జారీ చేసిన రెవెన్యూ అధికారి ఎవరు...!
- 22 (ఎ) కలెక్టర్ ఇచ్చిన నిషేదిత జాబితా తప్పా...!

02

ఘట్‌కేసర్ మండలం అన్నోజిగూడలో రియల్ మాఫియా అరాచకం పెట్రేగిపోతోంది. ఒక కుటుంబం కబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రియల్ మాఫియాతో కుమ్మక్కైన కొందరు కేటుగాళ్లు ప్రభుత్వ భూములను అక్రమంగా విక్రయించిన వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 22-(ఎ) నిషేధిత జాబితాలో నమోదైన సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమి, ప్రస్తుతం రూ.200 కోట్లకు పైగా విలువ చేసే ఈ స్థలాన్ని కొందరు రియల్టర్లు ఎలాంటి లింక్ డాక్యుమెంట్లు లేకుండానే, లింకుల కోసం అక్రమంగా రకరకాల పేర్లతో డాక్యుమెంట్లు తయారు చేసి క్రయవిక్రయాలు జరిపి ప్రభుత్వ భూమిని కొల్లగొట్టారనే బహిరంగ చర్చ జరుగుతోంది.ఈ వ్యవహారంపై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేయగా, క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అన్నీ సవ్యంగానే ఉన్నట్లు నివేదిక ఇవ్వడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ భూమి అసలు స్వరూపం ఏమిటి..? 22-(ఎ) జాబితాలో ఉన్న భూములపై లావాదేవీలు ఎలా జరిగాయి..? ప్రస్తుతం ఆ భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయి..? కలెక్టర్ జారీ చేసిన నిషేదిత జాబితా తప్పా...? అనే ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా హాట్‌టాపిక్‌గా మారాయి.



## ఉద్యోగులు, పెన్షనర్లకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్

### మరో రూ.2,000 కోట్లు విడుదల

**హైదరాబాద్, మహా :** ఉద్యోగులకు ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. గత 100 రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన రూ.6,000 కోట్ల బకాయిల చెల్లింపులను పూర్తి చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. గురువారం మరో రూ.2,000 కోట్లను విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నిధులను విడుదల చేసినట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు.

## పోటెత్తుతున్న కృష్ణమ్మ

- శ్రీశైలం డ్యామ్ కు వరద ప్రవాహం
- జూరాల గేట్లు ఎత్తి వేసిన అధికారులు
- ఎల్‌నినో కష్టాల వేళ బిగ్ రిలీఫ్

02





## ప్రజా సమస్యలపై మంత్రి పొంగులేటి 'దర్బార్'

- కల్లూరులో కల్లూరు, తల్లాడ మండలాల రైతు సదస్సు.. వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

02

## వందేమాతరం' దేవతల ఆరాధనను ప్రతిబింబిస్తుంది : ఓవైసీ

- పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన వందేమాతరం

**ఢిల్లీ, మహా :** పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వందేమాతరం బిల్లు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త చట్టంపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమావేశాలు వాయిదా పడిన అనంతరం విలేకరులతో మాట్లాడిన ఆయన, ఈ చట్టం దేశ రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'జనగణమన', 'వందేమాతరం'ల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మన జాతీయ గీతమైన 'జనగణమన' పాడినప్పుడు భారతదేశ వైవిధ్యం, ఇక్కడి ప్రజల ఐక్యత కళ్లముందు కదలాడుతాయని... అయితే 'వందేమాతరం' మాత్రం ఒక నిర్దిష్ట పూజా విధానాన్ని, దేవతల ఆరాధనను ప్రతిబింబిస్తుందని అభిప్రాయపడ్డారు.





# రియల్ మాఫియా అరాచకం..!

**మహా, స్టేట్ బ్యూరో చీఫ్:** మేడ్చల్ -మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, ఘట్కేసర్ సర్కిల్, అన్నోజిగూడలో ప్రభుత్వ భూముల వ్యవహారం సంచలనంగా మారింది. అందుబాటులో ఉన్న ఎన్‌కంబరెన్స్ (ఈసీ) వివరాల ప్రకారం, 2006 సంవత్సరంలో నమోదైన డాక్యుమెంట్ నంబర్ 0102 ద్వారా సేల్ అగ్రిమెంట్ విత్ పోసెషన్ జరిగినట్లు నమోదైంది.

ఈసీలో నమోదైన వివరాల ప్రకారం, సర్వే నంబర్ 90 లోని 5.11 ఎకరాలు, సర్వే నంబర్ 91 లో 16 గుంటల విస్తీర్ణం ఈ లావాదేవీలో భాగమైనట్లు నమోదై ఉంది. 2006 సంవత్సరంలో బాలగోని ఆంజనేయులు గౌడ్, బాలగోని అరుణ, బాలగోని మధు గౌడ్, బాలగోని వినోద్ గౌడ్, వేముల స్వప్న, బాలగోని దశరథ్ గౌడ్, బాలగోని బాలమ్మ, బాలగోని విజయ్ కుమార్ గౌడ్, బూతుకూరి సోహరాణి, కట్ట అరుణ, సనం అనూష, ధూడాల శ్రీలత, బాలగోని రమేష్ గౌడ్, బాలగోని శైలజ, బాలగోని కార్తీక్ గౌడ్, బాలగోని అక్షయ గౌడ్, బాలగోని ప్రియాంక, బాలగోని శంకరయ్య, బాలగోని శకుంతల, బాలగోని ప్రవీణ్ కుమార్, బాలగోని నవీన్ గౌడ్, బాలగోని సుమన్ గౌడ్, బాలగోని కార్తీక్ గౌడ్, బాలగోని దీప, బాలగోని వెంకటమ్మ, బాలగోని పెద్ద నర్సింహ గౌడ్, బాలగోని సుగుణమ్మ, బాలగోని సుధాకర్ గౌడ్, అనంతి సుధారాణి, వలస రేవతి, మారగోని ఉమారాణి అందరు కలిసి ఎం/ఎస్ నవభారత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ లిమిటెడ్ (ప్రతినిధి కృష్ణారెడ్డి) కి విక్రయించారు. అయితే ప్రస్తుతం ఈ భూమి ప్రభుత్వ రికార్డుల్లో 22(ఎ) నిషేధిత జాబితాలో ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఒకవైపు ప్రభుత్వ భూమిగా నమోదై ఉండగా, మరోవైపు వాటికి సంబంధించిన ఒప్పందాలు, యాజమాన్య హక్కుల బదిలీలు, తదనంతర లావాదేవీలు ఎలా జరిగాయన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.ప్రభుత్వ భూములుగా ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చెబుతుండగా సర్వే నంబర్లకు సంబంధించి ఇంత పెద్ద ఎత్తున లావాదేవీలు జరగడం, వాటిలో పలువురు వ్యక్తులు మరియు ఒక ప్రైవేట్ కంపెనీ పేరు కనిపించడం వెనుక ఉన్న వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ రికార్డులు, 22(ఎ) నిషేధిత జాబితా, ఎన్‌కంబరెన్స్ రికార్డులు, ప్రస్తుతం ఉన్న యాజమాన్య హక్కులపై సమగ్ర విచారణ జరిపితేనే అసలు నిజాలు బయటపడతాయని వారు పేర్కొంటున్నారు.

**లింక్ డాక్యుమెంట్లు లేకుండానే లావాదేవీలు..!**

ప్రభుత్వ భూమికి సంబంధించి అసలు యాజమాన్య హక్కులు, చట్టబద్ధమైన లింక్ డాక్యుమెంట్లు లేకపోయినా, కొందరు మధ్యవర్తులు, రియల్టర్లు కుమ్మక్కై క్రయవిక్రయాలు జరిపినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు చేతులు మారుతున్న సమయంలో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలు ఎలా అనుమతించాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**ప్రధాన రహదారిని మింగిన హోటల్ తులిప్స్..!**



| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 33 | Medchal-Malkajgiri | Ghatkesar | Annojiguda | 90 | -- | -- | 5-12 | State Govt. |

Tahsildar, Ghatkesar Mandal; Revenue Divisional Officer, Keesara Division; Additional Collector, Medchal-Malkajgiri District; Collector & District Magistrate, Medchal-Malkajgiri District.

| Sl. No. | Name of the District | Name of the Mandal | Name of the Village | Sy.No. & Sub Division No. (if any) | Town Sy.No. (if applicable) | House No. (if applicable) | Extent | State Government/ Central Government |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 34 | Medchal-Malkajgiri | Ghatkesar | Annojiguda | 90/Part | - | - | 0-1 | Gairan Sarkari Bypass road |
| 35 | Medchal-Malkajgiri | Ghatkesar | Annojiguda | 91 | -- | -- | 0-16 | State Govt. |
| 36 | Medchal-Malkajgiri | Ghatkesar | Annojiguda | 97/Part | - | - | 0-03 | By pass Road |
| 37 | Medchal-Malkajgiri | Ghatkesar | Annojiguda | 98/Part | - | - | 0-30 | By pass Road |

Tahsildar, Ghatkesar Mandal; Revenue Divisional Officer, Keesara Division; Additional Collector, Medchal-Malkajgiri District; Collector & District Magistrate, Medchal-Malkajgiri District.

**నిషేధిత జాబితల్లో ఉన్నట్లు కలెక్టర్ జారీ చేసిన నివేదిక**

అదే ప్రాంతంలో ప్రధాన రహదారిని ఆక్రమించి హోటల్ తులిప్స్ నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా వినియోగానికి కేటాయించిన రహదారిని క్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినా సంబంధిత శాఖలు ఎందుకు స్పందించలేదనే ప్రశ్నలు స్థానికులు లేవనెత్తుతున్నారు. ప్రభుత్వ భూముల మాదిరిగానే ప్రజా రహదారులు కూడా ఆక్రమణలకు గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**హైడ్రాకు ఫిర్యాదు... అయినా ఫలితం శూన్యం..!**

ఈ వ్యవహారంపై స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అన్నీ సవ్యంగానే ఉన్నట్లు నివేదిక ఇవ్వడం వివాదానికి మరింత ఆజ్యం పోసింది. ప్రభుత్వ భూములు, రహదారి ఆక్రమణలపై ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఎలాంటి లోపాలు లేవని తేల్చడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



ప్రభుత్వ భూమిని ఆక్రమించి తులిప్ హోటల్ నిర్మాణం

## సమగ్ర విచారణకు డిమాండ్..!

వందల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న క్రమంలో రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. 22(ఎ) నిషేధిత జాబితాలో ఉన్న భూములపై లావాదేవీలు ఎలా జరిగాయి..? ఎలాంటి ఆధారాలతో రిజిస్ట్రేషన్లు, ఒప్పందాలు నమోదయ్యాయి..? ఇందులో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల పాత్ర ఏమిటి..? అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతున్నారు.ముఖ్యంగా అప్పటి రెవెన్యూ అధికారులు, సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పాత్రపై లోతైన దర్యాప్తు జరపాలని, ప్రభుత్వ భూములకు సంబంధించిన లావాదేవీలను అనుమతించిన వారిపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లినట్లయితే, అందుకు బాధ్యులైన అధికారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.అలాగే సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి ప్రభుత్వ స్వాధీనం చేసుకుని, ఆక్రమణలు, అక్రమ క్రయవిక్రయాలపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ భూములను కాజేసేందుకు కుట్ర పన్నిన వ్యక్తులు, వారికి సహకరించిన అధికారులు ఎవరైనా ఉన్నట్లయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ లేకుండా వ్యవహరించి, ప్రజల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

**ప్రభుత్వ భూమికి ఎన్ఓసీ జారీ చేసినది ఎవరు..?**

22(ఎ) నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ఎన్ఓసీలు ఎలా జారీ అయ్యాయనే అంశం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. అసలు ప్రభుత్వ భూమికి ఎన్ఓసీ ఇచ్చిన రెవెన్యూ అధికారి ఎవరు..? ఏ ఆధారాలతో ఆ అనుమతులు మంజూరు చేశారు..? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.కలెక్టర్ జాబితా తప్పా..? లేక లావాదేవీలే అక్రమమా..?మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం 22(ఎ) కింద నిషేధిత జాబితాలో చేర్చిన భూములపై క్రయవిక్రయాలు ఎలా జరిగాయన్నది కీలక ప్రశ్నగా మారింది. ఒకవేళ భూములు ప్రభుత్వానికి చెందినవి కాకపోతే నిషేధిత జాబితాలో ఎందుకు చేర్చారు..? ఒకవేళ కలెక్టర్ జారీ చేసిన జాబితా సరైనదైతే ఆ భూములపై రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయి..? ప్రస్తుతం ఆ భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయి..? అనే ప్రశ్నలకు సంబంధిత శాఖలు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

---

## బీజేపీలోకి రాకుంటే చంపేస్తామంటున్నారు

**.. సీజేపీ చీఫ్ హాట్ కామెంట్స్**

**ఢిల్లీ, మహా :** బీజేపీలోకి రావాలని తనను బెదిరిస్తున్నారని కాక్రోచ్ జనతా పార్టీ చీఫ్ అభిజీత్ బీప్కే సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీలో చేరితే నేను, నా కుటుంబం బాగుంటుందని ప్రలోభపెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మహారాష్ట్ర ఛత్రపతి శంభాజీనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీలో చేరకపోతే కుటుంబాన్ని చంపేస్తామని ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని దేశంలో అత్యున్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు ఈ విధంగా బెదిరించడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. మోదీ, అమిత్ షా తో పోలీస్తే నా వయసు ఎంత? యువతను భయపెట్టే స్థాయికి దిగజారుతున్నారంటే అలాంటి పదవులకు విలువ ఏముందని ప్రశ్నించారు. విద్యార్థుల నిరసనల సమయంలో జరిగిన పోలీసుల దాడికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని అభిజీత్ డిమాండ్ చేశారు. అమిత్ షా చెప్పడం వల్లే పోలీసులు ఆందోళనకారులపై పెల్లెట్ గన్స్ వాడి ఉండవచ్చని అన్నారు. పెల్లెట్ గన్స్ వాడటం తాను కళ్లారా చూశానని, బిహార్ లో ఏకంగా ఏకే 47 ను ఉపోగించారని అన్నారు. కసబ్ లాంటి ఉగ్రవాదులపై వాడాల్సిన ఏకే 47 లను యువతపై ఎక్కుపెడతారా అని ప్రశ్నించారు. పోలీసుల దాడుల్లో కొందరు విద్యార్థులు కంటిచూపు కోల్పోయారని ఆరోపించారు. విదేశీ నిధులు వస్తున్నాయని చేసే ఆరోపణలు నిజమైతే అది దేశభద్రతా యంత్రాంగం వైఫల్యమేనని, దానికి హోంమంత్రినే జవాబుదారీని చేయాలని అన్నారు. నూతన విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ మునుపటి మంత్రికి రిప్లేస్‌మెంట్ కాపీ మాత్రమేనని ఎద్దేవా చేశారు.

---

## మంత్రి సీతక్క సెక్రటేరియట్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ యాక్టివిటీస్ రివ్యూ

**మహా :** అంగన్వాడీల బలోపేతానికి కృషి చేస్తుందని అందులో భాగంగా అంగన్వాడీ టీచరమ్మల సలహాలు సూచనలు తీసుకోవడానికి జిల్లాల వారీగా సదస్సులు నిర్వహించాలని అధికారులను అదేశించిన మంత్రి సీతక్క ఎక్కడ ఎక్కడ టాయిలెట్స్, కరెంటు, త్రాగునీటి సమస్యలు గుర్తించి పరిష్కరించేలా ఆదేశాలు ఇచ్చిన మంత్రి సీతక్క త్వరలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఇచ్చే యూనిఫార్మ్ ను పరిశీలించిన మంత్రి సీతక్క

అక్టోబర్ ఒకటవ వారంలోగా సిద్ధం చేయాలని ఆదేశించిన మంత్రి సీతక్కప్రతి జిల్లాలో అడాప్షన్ సెంటర్స్ ఏర్పాటు చేసేలా కృషి చేయాలని ఆదేశించిన మంత్రి, ఇప్పటికీ 17 ఉన్నట్లు తెలియజేసిన అధికారులు అంగన్వాడీ టీచర్స్, ఆయాల రిక్రూట్మెంట్ సమీక్షించిన మంత్రి సీతక్క 16 జిల్లాలో నోటిఫికేషన్స్ ఇచ్చినట్లుగా తెలిపిన అధికారులు. మిగితా జిల్లాలో కలెక్టర్స్ మాట్లాడి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించింది మంత్రి సీతక్క అంగన్వాడీ సెంటర్లలో పిల్లల పోషకాహారం, ఎదుగుదల మీద ఒక శాంపిల్ సర్వే నిర్వహించి, ఏ విధంగా మెరుగుపడాలి చూడాలి అని ఆదేశించిన మంత్రి సీతక్క. కేంద్రం నుండి వచ్చే ఫండ్స్ లాప్స్ అవకుండా ప్రజల అవసరాల కోసం పూర్తి స్థాయిలో వినియోగించాలని ఆదేశించింది.

---

# 2034 వరకూ నేనే ముఖ్యమంత్రిగా ఉంటా

( మొదటి పేజీ తరువాయి )

విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్‌చేంజ్' కార్యక్రమంలో భాగంగా ఫిన్‌లాండ్, జర్మనీ దేశాల్లో ఉపాధ్యాయుల బృందం పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

**రెసిడెన్షియల్ స్కూళ్లకు పీవీ శ్రీకారం చుట్టారు..**

జవాహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, పీవీ నర్సింహారావు వేసిన పునాదులతో ఇప్పుడు మన దేశంలో లైఫ్‌స్పాన్ పెరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రెసిడెన్షియల్ స్కూళ్లకు పీవీ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇక్కడి పిల్లలు ప్రపంచంతో పోటీ పడాలని చెప్పారు. విద్యలో నాణ్యత పెరగాలని, పిల్లలకు పౌష్టికాహారం అందాలని సూచించారు. తెలంగాణలో తనకు తెలిసిన మేధావులు ఇద్దరేనని.. వారిలో కేకే, జైపాల్‌రెడ్డి అని అభివర్ణించారు. విద్య విషయంలో బాధ్యత తీసుకోవాలని కేకేను అడిగానని చెప్పుకొచ్చారు. ఆయన సలహాదారుగా అనేక సూచనలు చేస్తున్నారని తెలిపారు. వెనకబాటుతనానికి కారణం చదువులేకపోవడమేనని చెప్పుకొచ్చారు. చదువుకున్న ఎస్సీలు సమాజంలో మంచి స్థానంలో ఉన్నారని వివరించారు. ఆస్తులున్నా.. చదువు లేకపోతే సమాజంలో వెనకపడిపోతున్నారని వెల్లడించారు. విద్యార్థులను సమాజంలో గొప్పగా నిలబెట్టగలిగిన శక్తి ఉపాధ్యాయులకు ఉందని కొనియాడారు. ప్రతీ విద్యార్థిపై రూ.1,08,000 ఖర్చు తాము చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

**ప్రపంచంతో పోటీ పడాలంటే ఈ విద్యా నాణ్యత సరిపోదు..**

పీవీ నర్సింహారావు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వేల్‌లో ఆ స్కూల్లోనే ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు చదువుకున్నారని ప్రస్తావించారు. నవోదయకు స్ఫూర్తి సర్వేల్ గురుకులమని చెప్పుకొచ్చారు. ప్రపంచంతో పోటీ పడాలంటే ఈ విద్యా నాణ్యత సరిపోదని అభిప్రాయపడ్డారు. ప్రపంచం ఇంకా మెరుగైన నాణ్యమైన విద్య ఆశిస్తుందని తెలిపారు. నేర్చుకోవడమే కాదని.. నేర్చుకున్న వాళ్లతో ఇక్కడి విద్యార్థులు పోటీ పడాలని అన్నారు. జర్మన్, జపాన్, సౌత్ కొరియా, చైనా లాంటి దేశలతో ఇక్కడి విద్యార్థులు పోటీ పడాలని సూచించారు. బదిలీలు, ప్రమోషన్లు అన్నీ అడగకుండానే తాము ఇచ్చామని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల సమస్యలు తనకు వదిలేయాలని అన్నారు. వారి సమస్యలను తాను పరిష్కరిస్తానని మాటిచ్చారు. 2023 వరకు ఒకటో తేదీనే జీతాలు పడ్డాయా? అని ప్రశ్నించారు. ఈ మూడేళ్లు తెలంగాణను సక్రమంగానే నడిపించానని స్పష్టం చేశారు. ఎక్కడా ఆగం కాలేదని.. కలగాపులగం చేయలేదని తెలిపారు. ప్రతి విద్యార్థిపై రూ.1,08,000 ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. 201423 మధ్య డ్రాపౌట్స్ పెరిగాయని వివరించారు. 202326 వరకు డ్రాపౌట్స్ తగ్గి అడ్మిషన్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. విద్యాశాఖలో తాము తెచ్చిన సంస్కరణలే ఇందుకు కారణమని వెల్లడించారు. క్రమశిక్షణ లేకపోతే ఎంత తెలివి ఉన్నా పనికిరారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**విద్యార్థుల భవిష్యత్ కోసమే విద్యాశాఖ తీసుకున్నా**

అధికారం, ఓట్లు ఎక్కువగా ఇచ్చే శాఖలపైనే సాధారణంగా అందరికీ మక్కువ ఉంటుందని ఓట్లు రావని తెలిసినా విద్యార్థుల భవిష్యత్తు, సమాజంలో మార్పు కోసమే తాను విద్యా శాఖ తీసుకున్నానని సీఎం పేర్కొన్నారు. ప్రపంచంతో తెలంగాణ విద్యార్థులు పోటీ పడాలన్నదే లక్ష్యమన్నారు. అయితే కొందరు విద్యాశాఖకు మంత్రి లేడని త్వరగా ఆ శాఖకు ఓ మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారన్న సీఎం, అయితే ఏ కారణంతో తాను విద్యాశాఖకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. గవర్నమెంట్ స్కూల్స్ లో చేరుతున్న వారి సంఖ్య పెంచినందుకా? లేక విద్యార్థులకు అల్పాహార పథకం తీసుకువచ్చినందుకు రాజీనామా చేయాలా అని మండిపడ్డారు. మండల స్థాయిలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు మండలం ఒక యూనిట్ గా డిసెంబర్ నాటికి ఉపాధ్యాయ సంఘాలు, ఎంఈఓలు నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ఇందుకోసం ఓ వెబ్ సైట్ ను ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ఏటా పది నుంచి 15 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని విదేశాలకు పంపి అక్కడి విధానాలను అధ్యయనం చేయిస్తామని సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కేకేశవరావు, కార్యదర్శి యోగితారాణా పాల్గొన్నా

---

# ప్రజా సమస్యలపై మంత్రి పొంగులేటి 'దర్బార్'

**కల్లూరులో కల్లూరు, తల్లాడ మండలాల రైతు సదస్సు.. వేలాదిగా తరలివచ్చిన ప్రజలు**

సత్తుపల్లి, జూలై 30: మహా.: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. కల్లూరులోని డీఎన్‌పీ ఫంక్షన్‌హాల్‌లో గురువారం కల్లూరు, తల్లాడ మండలాలకు సంబంధించిన రైతు సదస్సు జరిగింది. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్, కల్లూరు సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్‌తో పాటు అదనపు కలెక్టర్, డీఎఫ్ఓ, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కల్లూరు, తల్లాడ మండలాల నుంచి వేలాదిగా ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌కు నేరుగా అందజేశారు. భూ సమస్యలు, రైతుల సమస్యలు, రెవెన్యూ, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రజలు వినతులు సమర్పించారు.

**రైతు సంక్షేమమే ధ్యేయం..**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజలు తమ సమస్యలను వివరించిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గాలను సూచించారు. పెండింగ్ సమస్యలను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అవకతవకలు, ప్రజలకు జరిగిన నష్టాలను మంత్రి వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు, వాటి పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని తెలిపారు.

**ప్రభుత్వానికి ప్రజల కృతజ్ఞతలు..**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ కృతజ్ఞతలు తెలిపారు.

---

## మోదీ రాజీనామా లేఖ వైరల్

**ఫేక్ లేఖపై పిఐబి క్లారిటీ**

**ఢిల్లీ, మహా :** ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేసినట్లు ఆయన సంతకంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేఖ పూర్తిగా ఫేక్ అని కేంద్ర ప్రభుత్వ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం నిర్ధారించింది. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి అలాంటి లేఖ ఏదీ విడుదల కాలేదని, మోదీ కూడా దానిపై సంతకం చేయలేదని స్పష్టం చేసింది. నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ ఫేక్ లెటర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అధికారిక వర్గాల నుంచి నిర్ధారణ చేసుకోకుండా ఇలాంటి సందేశాలను నమ్మకూడదని, ఫార్వర్డ్ చేయకూడదని 'ఎక్స్' వేదికగా పీఐబీ సూచించింది .

---

## కూరగాయల సాగును ప్రోత్సహించండి

- సెంట్రలైజ్డ్ కిచెన్స్ పరిసర ప్రాంతాల్లో దృష్టి పెట్టండి
- ఆర్గానిక్ సాగు దిశగా రైతులకు అవగాహన కల్పించండి
- నిపుణుల కమిటీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎల్ నినో పరిస్థితుల ప్రభావంపై నివేదికను అందజేసిన కమిటీ

**మహా :** రాష్ట్రంలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖతో కలిసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు కొత్తగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఆర్గానిక్ పద్ధతిలో కూరగాయలు, ఇతర పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు పండించిన పంటలను నేరుగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ నుంచి ఎక్స్టెన్షన్ అధికారులను నియమించి, సంబంధిత విభాగాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గురువారం ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎల్ నినో పరిస్థితుల ప్రభావంపై నిపుణుల కమిటీ నివేదికను సమర్పించింది. నివేదికలో కమిటీ ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. తెలంగాణలో ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రభావం, అత్యవసర కార్యాచరణ ప్రణాళికపై నివేదికలో ప్రస్తావించింది. రాష్ట్రంలో తగినంత వర్షపాతం నమోదు కాకపోవడంతో వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపింది. ప్రత్యామ్నాయ పంటల ైపు రైతులను ప్రోత్సహించాలని పేర్కొంది. గ్రామాలవారీగా అత్యవసర ప్రణాళికలు రూపొందించి పప్పు ధాన్యాలు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, కూరగాయల పంటలను ప్రోత్సహించాలని తెలిపింది. 75శాతం సబ్సిడీతో ఈ పంటలకు సంబంధించిన విత్తనాలను అందించాలని, ప్రత్యామ్నాయ పంటలకు కొత్త రుణాలు మంజూరు చేయాలని కమిటీ సూచించింది.

---

# బస్ టికెట్‌తో పాటే ఆటో బుకింగ్

( మొదటి పేజీ తరువాయి )

ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు ప్రముఖ ఎలక్ట్రిక్ ఆటో తయారీ కంపెనీలతో ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్చలు జరుపుతున్నారు. ఈ చర్చలు కొలిక్కి వచ్చిన వెంటనే ఈఆటోలు రోడ్డెక్కనున్నాయి. ఈ కొత్త విధానంలో ప్రయాణికులు తమ బస్ టికెట్‌ను బుక్ చేసుకునే సమయంలోనే అదనంగా ఆటో రైడ్‌ను కూడా ఒకేసారి బుక్ చేసుకునేలా ప్రత్యేక సౌకర్యం కల్పించనున్నారు. దీని ద్వారా ప్రయాణికులను వారి నివాసం నుంచి సమీప బస్ పాయింట్‌కు, అలాగే బస్సు దిగిన తర్వాత అక్కడి నుంచి వారి చివరి గమ్యస్థానానికి ఈఆటోలు సురక్షితంగా చేరవేస్తాయి. ఫలితంగా ప్రయాణికులకు విలువైన సమయం ఆదా




అవడంతో పాటు బస్టాప్‌లకు చేరుకోవడానికి, అక్కడి నుంచి గమ్యస్థానాలకు వెళ్లడానికి పడే ప్రయాసలు తప్పుతాయి.

---

# పరామర్శ అంటే ఇదేనా?

**మండిపడ్డ మంత్రి పార్థసారధి**
**ప్రశాంతతను చెడగొట్టేందుకే జగన్ టూర్**

**అమరావతి, మహా :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ లక్ష్యం పరామర్శ కాదని, అక్కడున్న ఆనందకర పరిస్థితులను భగ్నం చేయడమేనని మంత్రి పార్థసారథి అన్నారు. జైలులో ఉన్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పరామర్శించేందుకు శ్రీకాకుళం జిల్లాకు వెళ్లిన తీరుపై ఆయన స్పందించారు. ఆంక్షలు ఉన్నపటికీ వేలాది మంది నేతలు, కార్యకర్తలతో ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించారని మండిపడ్డారు. రణస్థలం మండలం పైడిభీమవరంలో మహిళా ఎస్ఐను దూషించడంపై పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎస్సై అని కూడా దౌర్జన్యానికి పాల్పడ్డారని మండిపడ్డారు. టూర్ పేరు చెప్పి అరాచకాలకు పాల్పడిన వైసీపీ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జగన్ పరామర్శ యాత్ర ఎందుకు చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 1న ప్రధాని మోదీ వస్తున్నారని, ఒక రోజు ముందే కావాలని జగన్ పర్యటన చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో భయానక వాతావరణాన్నిసృష్టించేందుకు జగన్ పర్యటన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

---

# పోటెత్తుతున్న కృష్ణమ్మ

**శ్రీశైలం డ్యామ్ కు వరద ప్రవాహం**
**జూరాల గేట్లు ఎత్తి వేసిన అధికారులు**
**ఎల్‌నినో కష్టాల వేళ బిగ్ రిలీఫ్**

**హైదరాబాద్, మహా :** వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన సమయంలో కృష్ణానది జలకళను సంతరించుకుంటోంది. ఎట్టకేలకు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రారంభమైంది. వానా కాలం మొదలై రెండు నెలలైనా ఇప్పటివరకు ఎగువ నుంచి ఇన్ ఫ్లో రాలేదు. కృష్ణా నది ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న కుండపోత వర్షాలతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ఉద్ధ ృతి గణనీయంగా పెరిగింది. దీంతో, దిగువన ఉన్న శ్రీశైలం జలాశయానికి కృష్ణమ్మ వేగంగా చేరుతోంది. తెలుగు రాష్ట్రాలను రెండు నెలల కాలంగా ఎల్‌నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితు లు ఏర్పడ్డాయి. ఈ సమయంలోనే కృష్ణా నది ఎగువ పరీవాహక ప్రాంతాల్లోకుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ఉద్ధ ృతి గణనీయంగా పెరిగింది. వారం రోజులుగా ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక పరీవాహక ప్రాంతాల్లో విస్తారంగా వానలు పడుతుండటంతో జూరాలకు ఇన్‌ఫ్లో భారీగా వచ్చి చేరుతోంది. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టుకు 32,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా... అధికారులు క్రస్ట్ గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లే దాదాపు 30,700 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నీరు దిగువన ఉన్న శ్రీశైలం జలాశయానికి కృష్ణమ్మ వేగంగా చేరుతోంది. మహారాష్ట్ర, కర్ణాటకలోని పశ్చిమ కనుమ ల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో.. జూరాలకు ఇన్‌ఫ్లోలు మరింత పెరిగే అవకాశం ఉంది.

పెరుగుతున్న ఇన్ ఫ్లో.. అధికారుల అప్రమత్తం

అదే సమయంలో ఎగువ నుంచి వచ్చే ప్రవాహం భారీగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఫలితంగా రానున్న రోజుల్లో శ్రీశైలానికి మరింత ఇన్ ఫ్లో పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా అటు గోదావరి బేసిన్లలో ప్రాజెక్టులకు వరద ప్రవాహం మొదలవడంతో రైతన్నల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఎగువ ప్రాంతాలు, స్థానిక పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులు జలకళ సంతరించుకుంటున్నాయి. గోదావరి బేసిన్ లోని ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఇక, కృష్ణాపై ఎగువన ఉన్న ఆల్మట్టి నుంచి బుధవారం 80 వేల క్యూసెక్కులు వదులుతున్నారు. కాగా, నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 89,520 క్యూసెక్కులను జూరాలకు విడుదల చేస్తున్నారు. ఇక.. శ్రీశైలం ప్రాజెక్టుకు ప్రస్తుతం 18,349 క్యూసెక్కుల వరద వస్తోంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 823.70కు చేరింది. రానున్న నాలుగు రోజుల్లో ఇన్‌ఫ్లో మరింత పెరిగే అవకాశం ఉందని.. నీటిని దిగువకు విడుదల చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

---

# జగన్ ములాఖత్ కు టైం షాక్

**రోడ్డుమార్గంలో వెళ్ళేసరికి ముగిసిన టైం**

**అమరావతి, మహా :** మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును కలిసేందుకు వైఎస్ జగన్ జైలు ములాఖత్ తీసుకోగా, విశాఖ నుంచి రోడ్డు మార్గంలో యాత్ర చేయడంతో జైలు ములాఖత్ సమయం ముగిసింది. దీంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. అయితే ఈ ఘటనపై హోంమంత్రి అనిత స్పందించారు. జగన్ పర్యటనలో జరిగిన ఘటనపైనా ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనలో మహిళా ఎస్సై పట్ల వైసీపీ కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారని, ఆమెను చుట్టిముట్టి ఇబ్బందులకు గురి చేశారని అనిత మండిపడ్డారు. వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక ములాఖత్ సమయం ముగియడంతో జైలు గేట్లు మూసివేశామని అనిత పేర్కొన్నారు. జగన్ శ్రీకాకుళం పర్యటన వెనుక ప్రత్యేక అజెండా ఉందని ఆరోపించారు. జగన్ పర్యటనపై ఎలాంటి ఆంక్షలులేవని స్పష్టం చేశారు. ఆంక్షలు పెట్టి ఉంటే జగన్ అసలు పర్యటనకు వెళ్లగలిగేవారేనా ప్రశ్నించారు. ట్రాఫిక్ క్లియర్ చేసి పంపేందుకు ప్రయత్నం చేశామని, కానీ జగన్ కావాలనే ఆలస్యం చేశారని వంగలపూడి అనిత ఆరోపించారు.

# ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

**ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య డాన్స్**



**యాదాద్రి భువనగిరి జూలై 30 మహా**: యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం బోయినిపల్లి తండాలో బంజారా సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన తీజ్ పండుగ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, సర్పంచ్ భూక్య రజిత రమేష్ నాయక్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తండా మహిళలు, యువతులు సంప్రదాయ బంజారా వస్త్రధారణలో తీజ్ పండుగ ప్రత్యేక నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తండా ప్రజలతో కలిసి సంప్రదాయ నృత్యం చేశారు.
ఆయన తండా వాసులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేయడం అక్కడి ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. స్థానికులు ఆనందోత్సాహాలతో ఆయనకు ఘన స్వాగతం పలికి, ప్రేమాభిమానాలను చాటుకున్నారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తీజ్ పండుగ బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గొప్ప పండుగ అని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, కుటుంబ సౌభాగ్యం, సుఖశాంతి, మంచి వర్షాలు, సమృద్ధి పంటల కోసం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవడం విశిష్ట సంప్రదాయమని పేర్కొన్నారు..తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారి ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించే దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.తండాల అభివృద్ధితో పాటు విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, ఉపాధి వంటి అన్ని రంగాల్లో గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. తీజ్ పండుగ సందర్భంగా నాయకుని తండా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, తండా పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంగా ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలి.!

- **జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**
- **తుక్కుగూడలో ఆగస్టు 2న ఏఐటీయూసీ జిల్లా మహాసభలు**
- **నాలుగవ మహాసభను విజయవంతం చేయండి: ఏఐటియుసి**




**మహేశ్వరం జూలై 30 మహా:**కార్మికుల వైద్య సదుపాయాల కోసం జిల్లా కేంద్రంగా ఈఎస్ఐ హాస్పిటల్ నియమించాలి పానుగంటి పర్వతాలు అన్నారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటియుసి) రంగారెడ్డి జిల్లా నాలుగోవ మహాసభ ఆగస్టు 2న, మహేశ్వరం మండలం, తుక్కుగూడలోని ఎస్వి స్ఆర్ కన్వెన్షన్ హాలులో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, ఈ మహాసభకు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి చంద్రయ్యలు హాజరవుతున్నారని పర్వతాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఏఐటీయూసీ విస్తరణకు భవిష్యత్తు ఉద్యమాలకు కార్మికుల సమస్యలు, కార్మికులకు వైద్య సదుపాయాల కోసం జిల్లా కేంద్రంగా ఈఎస్ఐ హాస్పిటల్ నియమించాలి, వలస కార్మికుల సమస్యల పై మహాసభలో చర్చించి నిర్ణయాలు చేస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుపై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కే చందుయాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, పి.దేవేందర్ గౌడ్, కొమ్మగళ్ళ రాజు, యాదగిరి, శివ, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- **అధికారులతో ఎమ్మెల్యే రేవూరి సమీక్ష**
- **పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశం**



**హనుమకొండ, మహా:** పరకాల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హనుమకొండ కలెక్టరేట్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయ్, డాక్టర్ సత్యశారదతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.రహదారులు, మిషన్ భగీరథ, ఇందిరమ్మ ఇళ్లు, టెక్స్టైల్ పార్క్, ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కలెక్టర్లు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## పాలకుర్తిలో వరద ఉద్ధృతి అప్రమత్తమైన పంచాయతీ యంత్రాంగం



**పాలకుర్తి 30 జూలై మహా** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పాలకుర్తి గ్రామంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గ్రామ సర్పంచ్ పెద్దపల్లి తిరుమల శుక్రవారం ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి తక్షణ ఉపశమన చర్యలు చేపట్టారు. వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పంచాయతీ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. జెసిబితో సహాయంతో ఎల్లమ్మ ఆలయం సమీపంలోని ప్రధాన రహదారిపై నిలిచిపోయిన వరద నీరు ఇళ్లకు చేరకుండా, జెసిబి సహాయంతో వెంటనే గండి కొట్టించి నీటి ప్రవాహాన్ని సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు తొలగింపు పాలకుర్తి నుండి బక్కరాజంపల్లె వెళ్లే మార్గంలో వాగు సమీపంలో ఒక భారీ చెట్టు విరిగి రోడ్డుపై పడటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే జెసిబితో చెట్టును తొలగింపజేసి, ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.ప్రస్తుతం బక్కరాజంపల్లె వాగులో వరద ఉద్ధృతి తీవ్రంగా ఉన్నందున, గ్రామ ప్రజలు, ప్రయాణికులు ఎవరూ సాహసించి వాగు దాటే ప్రయత్నం చేయవద్దని సర్పంచ్ పెద్దపల్లి తిరుమల గారు విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాసు రమేష్, మాజీ ఎంపిటిసి దుర్గం కుమార్, చిప్ప శ్రీధర్, దుర్గం సంతోష్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టాక్సీ స్టాండ్ గా మారిన హనుమకొండ బస్టాండ్ జంక్షన్

- **విచ్చలవిడిగా రోడ్డు పైనే ఎర్టిగా కార్ల పార్కింగ్**
- **తరుచూ ట్రాఫిక్ జామ్ పట్టించుకోని ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది**
- **తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, స్థానికులు, రోగులు**
- **సంబంధిత శాఖల పై ముడుపుల ఆరోపణలు**
- **ఫిర్యాదులు చేసినా ఫలితం లేదంటున్న స్థానికులు, వాహనదారులు**



**హనుమకొండ, మహా ;** హనుమకొండ బస్టాండ్ వద్ద ఉన్న జంక్షన్ నుండి హైదరాబాద్ కు వెళ్లే ప్రధాన రహదారి పైనా ప్రైవేట్ టాక్సీల అరాచకం రోజురోజుకు పెరుగుతోంది. హైదరాబాద్ కు వెళ్లే ప్రధాన రహదారిని టాక్సీ డ్రైవర్లు తమ సొంత స్టాండ్‌గా మార్చేశారు. హనుమకొండ బస్టాండ్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు ఇలా అనేక వాహనాలు ఈ జంక్షన్ నుండే వెళ్తుంటాయి. దీంతో నిత్యం అత్యంత రద్దీగా ఉండే జంక్షన్ లలో ఇది ప్రధానమైనది. ముఖ్యంగా హనుమకొండ బస్టాండ్ చుట్టూ ఎన్నో ప్రైవేట్ ఆస్పత్రులు ఉండడంతో దూర ప్రాంతాల నుండి చాలా మంది రోగులు ఇక్కడికి వస్తుంటారు. అంబులెన్స్ వెళ్లాలన్న ప్రైవేట్ వాహనాల ద్వారా ఆసుపత్రులకు చేరుకోవాలన్న రోగులుతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా బస్టాండ్ ఆవరణలో రోడ్డుపైనే ఆటోల అడ్డా, అటువైపు విచ్చలవిడిగా కార్లు నిలపడం వల్ల తరచూ ట్రాఫిక్ జామ్ తో స్థానిక వ్యాపారస్తులు, వాహనదారులు రోజు నరకం చూస్తున్నామని వారు వాపోతున్నారు.

**రోడ్డు సగం ఆక్రమించిన ప్రైవేట్ కార్లు**

రాడార్ డయాగ్నొస్టిక్ ఎదురుగా, బస్టాండ్ నుండి హైదరాబాద్ వైపు వెళ్లే రోడ్డు పై మూల మలుపులో 10కి పైగా ఎర్టిగా కార్లు , ఇతర ప్రైవేట్ కార్లు రోడ్డు పైనే వరుసగా నిలిపి వేస్తున్నారు. రోడ్డు సగం ఆక్రమించడంతో వచ్చేపోయే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు బస్టాండ్ వద్ద ఆటోలు, ప్రైవేటు వాహనాలు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు చెబుతున్నారు.

**ఆసుపత్రులకు వెళ్లే రోగులకు ఇబ్బందులు**

ఈ జంక్షన్ కు ఆనుకునే రాడార్ డయాగ్నస్టిక్స్ వంటి ప్రైవేట్ ఆసుపత్రులు చాలా ఉన్నాయి. అత్యవసర రోగులను తీసుకెళ్లే వాహనాలు ఈ టాక్సీల వల్ల ఒక్కోసారి 1520 నిమిషాలు ట్రాఫిక్‌లో నిలబడాల్సి వస్తోంది. "అంబులెన్స్ కూడా ముందుకు వెళ్లడం లేదు. పోలీసులు ఏం చేస్తున్నారు?" అని స్థానిక వ్యాపారస్తులు ప్రశ్నిస్తున్నారు.

**ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్న బస్సులు, ఆటోలు**

హనుమకొండ నుండి ఉప్పల్, హైదరాబాద్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఆటోలు ప్రతిరోజూ ఈ జంక్షన్‌లో అరగంట వరకు నిలబడాల్సి వస్తోంది. వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. రోడ్డు పక్కన చెత్త, మురుగు కూడా చేరడంతో పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

**ఫిర్యాదులు చేసినా చర్యలు లేవు - ఆరోపణలు**

ఈ సమస్య పై పలుమార్లు ట్రాఫిక్ పోలీసులకు చెప్పినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రతి టాక్సీ నుండి వసూళ్లు జరుగుతున్నాయని అందుకే అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరో విషయం ఏమిటంటే జంక్షన్ వద్దే ట్రాఫిక్ సిబ్బంది ఉన్న వారు పట్టించుకోరు మరి ముఖ్యంగా కొంతమంది ట్రాఫిక్ పోలీసులు బస్టాండ్ కు సమీపంలో తనిఖీలు నిర్వహించి వాహనదారుల పై చలాన్లు వేస్తుంటారు కానీ రోడ్డుపైనే అడ్డగోలుగా పార్కింగ్ చేసిన వాహనాలను చిరు వ్యాపారస్తులను ఇవేమీ పట్టించుకోరు అని వాహనదారులు మండిపడుతున్నారు.

**ప్రజల డిమాండ్**

ఇప్పటికైనా వరంగల్ పోలీస్ కమిషనర్, ట్రాఫిక్, పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఈ జంక్షన్ లో ట్రాఫిక్ నియంత్రణ లో భాగంగా అక్రమ పార్కింగ్‌లను తొలగించి, టాక్సీలకు, ఆటో లకు ప్రత్యేక స్టాండ్ కేటాయించాలని, 24 గంటల పోలీసు పికెట్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్






**బెల్లంపల్లి, మహా:**భారీ వర్షాల నేపథ్యంలో బెల్లంపల్లి మున్సిపాలిటీలో పరిస్థితులను పలు వార్డులలో వరద ముప్పు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పరిశీలించారు.రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అసౌకర్యాలు ఏర్పడిన వరదలు ఇళ్లలోకి నీరు చేరిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. పలు వార్డులలో వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.
ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ దావత్ స్వాతి రమేష్ బాబులు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయంగా ఉంటూ వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రైనేజీలు, రోడ్లు, నీటి ప్రవాహ మార్గాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.వర్షాల నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, లోతట్టు ప్రాంతాలు, నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,. ప్రజలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలి. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి" అని ఎమ్మెల్యే ఆదేశించారు, అత్యవసర పరిస్థితుల్లో అధికారులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ బెల్లంపల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గోదావరి వరదలపై అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు**



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం తొలి ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు వేగవంతం చేయాలని టెలికాన్ఫరెన్స్‌లో ఆదేశించారు.గోదావరి పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడంతో పాటు, అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, విద్యుత్, వైద్య సేవలు, పారిశుద్ధ్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని, వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. మత్స్యశాఖ, అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ, వైద్య, విద్యుత్ తదితర శాఖలు అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని, గోదావరి స్నాన ఘాట్లు, పర్యాటక ప్రాంతాలు, నది తీరాల్లో బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను నదిలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.

## గ్రామాలను అభివృధి పరిచేందుకు అధికారులు రాజకీయ నాయకులు సమన్వయంతో పని చేయాలి


**మండల సర్వసభ్య సమావేశంలో డీపీఓ సురేష్ మోహన్**




**మొయినాబాద్ మహా:** మొయినాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) సురేష్ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీడీవో హిమబిందు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాల సమగ్రాభివృద్ధికి అధికారులు, సర్పంచులు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. స్థానిక అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచులకు ముందస్తు సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేస్తూ ముందుకు సాగాలని ఆయన స్పష్టం చేశారు. సమావేశం ప్రారంభంలో పలు గ్రామాల సర్పంచులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో చేపడుతున్న పనులు, వివిధ శాఖల కార్యక్రమాల గురించి సంబంధిత అధికారులు తమకు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని, దీనివల్ల క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై స్పందించిన డీపీఓ సురేష్ మోహన్ అధికారుల నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేస్తూ, ప్రతి సమస్యపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా కార్యకలాపాలు నిర్వహించడం సరికాదని ఆయన హెచ్చరించారు. మండలంలోని వ్యవసాయ పరిస్థితులు, రైతు రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై డీపీఓ విస్తృత సమీక్ష నిర్వహించారు. మండలంలో సుమారు 24 వేల మంది రైతులు ఉండగా, ఇప్పటివరకు కేవలం 9 వేల మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశించిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎల్నినో ప్రభావంతో వచ్చే కాలంలో నీటి నిల్వలు తగ్గే ప్రమాదం ఉందని, ఈ క్రమంలో రైతులు 'జలసిరి' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, పొలాల్లో వర్షపు నీటిని ఒడిసి పట్టుకునేలా చర్యలు చేపట్టాలని డీపీఓ కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడంపై ఎంపీడీవో హిమబిందు ప్రత్యేకంగా మాట్లాడారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే జరిమానాలు విధిస్తామని ఆమె హెచ్చరించారు. ప్రభుత్వ నిధులను నిబంధనలకు అనుగుణంగా వినియోగించి, మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సమావేశం ముగింపులో వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో జరుగుతున్న పనుల పురోగతిని వివరించారు. నిధుల వినియోగం, పెండింగ్‌లో ఉన్న పనుల పూర్తిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షా లు కురిసే అవకాశం

- **భారీ వర్షా లపై సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు**
- **24 గంటల కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి**



**వరంగల్, మహా:** రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. డీజీపీ సీవీ ఆనంద్‌తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వరద పరిస్థితులు, ముందస్తు చర్యలపై సమీక్షించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, పడవలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రమాదకర వంతెనలు, జలపాతాలు, పర్యాటక ప్రాంతాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైతే పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని, అన్ని జిల్లాల్లో 24 గంటల కంట్రోల్ రూమ్‌లు నిర్వహించాలని సూచించారు. వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహత్ బాజ్‌పాయ్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రజలు వరద నీటిలోకి వెళ్లకుండా అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.


## నకిలీ బంగారం కేసులో దర్యాప్తు ముమ్మరం

**కారేపల్లి, మహా:** తక్కువ ధరకే బంగారం ఇస్తామని అమాయకులను నమ్మబలికి మోసాలకు పాల్పడుతున్న నకిలీ బంగారం వ్యవహారంపై కారేపల్లి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసులో కీలక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.బంగారం పూత పూసిన ఆభరణాలను అసలు బంగారంగా విక్రయించడంతో పాటు వాటిని బ్యాంకుల్లో తాకట్టు పెట్టించి రుణాలు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితుల ఫిర్యాదుల మేరకు పోలీసులు విచారణ చేపట్టగా, మరికొందరి ప్రమేయంపై కూడా ఆరా తీస్తున్నారు. ఈ విషయమై ఎస్సై భైరు గోపి స్పందిస్తూ నకిలీ బంగారం వ్యవహారంపై విచారణ కొనసాగుతోందని, పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

## పేదరాలి అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**ఔదార్యం చాటిన సర్పంచ్ ప్రవీణ్**

**కారేపల్లి, మహా** : పేదరాలి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించి అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని తులిశ్యాతండాకు చెందిన గుగులోత్ బుజ్జి అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ దండు ప్రవీణ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అనుచరుడు ఎస్.ఎన్. నాయక్ క్వింటా బియ్యం అందించేందుకు ముందుకు వచ్చారు. మృతురాలిని పరామర్శించిన వారిలో వార్డు సభ్యురాలు జర్పుల శాలి, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.



## జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటల కంట్రోల్ రూమ్

**రంగారెడ్డి కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మహా:** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయ సేవల కోసం జిల్లా కలెక్టరేట్ లో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైతే 040 23237416, 9704958473 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకలు, చెరువుల సమీపంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని దాటేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అన్ని శాఖలు సమన్వయంతో స్పందించేలా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు.



మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | శుక్రవారం, హైదరాబాద్ | 31-07-2026

ANN తెలుగు



# హద్దులు దాటొద్దు



అనుమతి లేకుండా కారవాన్‌లోకి వచ్చాడు.. షాకింగ్ ఘటనను వెల్లడించిన కాజల్ అగర్వాల్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ తన సినీ జీవితంలో ఎదురైన ఓ అసౌకర్యకరమైన ఘటనను తాజాగా బయటపెట్టారు. ఓ సినిమా షూటింగ్ సందర్భంగా జరిగిన ఈ సంఘటన గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన కాజల్, షూటింగ్ ముగిసిన తర్వాత తాను కారవాన్‌లో విశ్రాంతి తీసుకుంటుండగా ఓ అసిస్టెంట్ డైరెక్టర్ ఎలాంటి అనుమతి లేకుండానే లోపలికి వచ్చాడని తెలిపారు. అతను తన ఛాతిపై కాజల్ పేరుతో వేయించుకున్న టాటూను చూపించాడని ఆమె చెప్పారు. ఆ ఘటన తనను తీవ్ర అసౌకర్యానికి గురి చేసిందని, అభిమానాన్ని వ్యక్తపరిచే విధానం ఏదైనా సరే వ్యక్తిగత హద్దులను దాటకూడదని ఆమె స్పష్టం చేశారు."నా పేరుతో టాటూ వేయించుకోవడం అతని అభిమానానికి నిదర్శనం కావచ్చు. కానీ అనుమతి లేకుండా కారవాన్‌లోకి రావడం మాత్రం ఏమాత్రం సమంజసం కాదు. ప్రతి ఒక్కరూ సెలబ్రిటీల వ్యక్తిగత గోప్యతను గౌరవించాలి. అభిమానమనే పేరుతో వ్యక్తిగత ప్రదేశాల్లోకి చొరబడడం, ఎదుటివారిని అసౌకర్యానికి గురి చేయడం సరైన ప్రవర్తన కాదు" అని కాజల్ అన్నారు.సెలబ్రిటీలకూ వ్యక్తిగత జీవితం, ప్రైవసీ ఉంటుందని, దానిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆమె సూచించారు. కాజల్ చేసిన ఈ వ్యాఖ్యలు సినీ పరిశ్రమలోనే కాకుండా సోషల్ మీడియాలో కూడా చర్చనీయాంశంగా మారాయి. దీంతో సెలబ్రిటీల భద్రత, వ్యక్తిగత గోప్యత, అభిమానుల ప్రవర్తనపై మరోసారి చర్చ మొదలైంది.

## సోషల్ మీడియాలో మళ్లీ ట్రెండింగ్‌లోకి

# వేద్విక సోని

- **ఇన్‌స్టాగ్రామ్‌లో కొత్త ఫొటోకు అభిమానుల నుంచి భారీ స్పందన**
- **గ్లామర్‌తో పాటు సహజమైన అందానికి ప్రశంసలు**
- **తెలుగు, కన్నడ చిత్రాలతో బిజీగా మారుతున్న యువ నటి**

సినీ నటి, మోడల్ వేద్విక సోని మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలిచింది. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తాజాగా షేర్ చేసిన ఓ అందమైన ఇండోర్ పోర్ట్రెట్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. స్టైలిష్ లుక్‌తో కనిపించిన ఈ ఫొటోకు "ఐ విల్ బీ వాచింగ్ యూ" అనే ఆసక్తికరమైన క్యాప్షన్ జత చేయడంతో అభిమానుల్లో మరింత చర్చకు దారి తీసింది.ఈ ఫొటోలో వేద్విక సోని బ్రౌన్ రంగు స్లీవ్‌లెస్ క్రాప్ టాప్‌కు తెలుపు రంగు స్కర్ట్‌ను జత చేసి ఎంతో ఆకర్షణీయంగా కనిపించింది. బంగారు, తెలుపు రంగు బ్రేస్‌లెట్లు, సింపుల్ పెండెంట్ నెక్లెస్‌తో తన లుక్‌ను మరింత ఎలిగెంట్‌గా తీర్చిదిద్దింది. మేకప్‌ను కూడా చాలా సహజంగా ఉంచడంతో ఆమె అందం మరింత మెరిసిపోయిందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.ఫొటో పోస్ట్ చేసిన కొద్ది సమయంలోనే వేలాది లైక్‌లు, కామెంట్లు వచ్చాయి. "గార్జియస్", "స్టన్నింగ్", "నేచురల్ బ్యూటీ", "ఎలిగెంట్ లుక్" అంటూ అభిమానులు ప్రశంసల వర్షం కురిపించారు. ప్రతి ఫొటోలో కొత్తదనాన్ని చూపిస్తూ ఫ్యాషన్ ప్రేమికులను ఆకట్టుకోవడం వేద్విక ప్రత్యేకతగా నిలుస్తోంది. సోషల్ మీడియాలో వేద్వికకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెను 8.10 లక్షలకు పైగా మంది ఫాలో అవుతున్నారు. ఫ్యాషన్ ఫొటోలు, ట్రెడిషనల్ డ్రెస్సులు, లైఫ్‌స్టైల్ అప్‌డేట్లు, ట్రావెల్ మూమెంట్స్, లగ్జరీ స్టైల్ ఫొటోలను తరచూ అభిమానులతో పంచుకుంటూ డిజిటల్ ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. సోషల్ మీడియాతో పాటు సినీ రంగంలోనూ వేద్విక తన ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగిస్తోంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో పెరిగిన ఆమె, మానవ వనరుల నిర్వహణ (హ్యూమన్ రిసోర్సెస్)లో ఎంబీఏ పూర్తి చేసిన తర్వాత మోడలింగ్, నటనపై ఆసక్తితో వినోద రంగంలో అడుగుపెట్టింది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన ఆమె, తక్కువ కాలంలోనే సినీ అవకాశాలను అందిపుచ్చుకుంది. రవితేజ నటించిన విజయవంతమైన చిత్రం 'ధమాకా'లో అతిథి పాత్ర ద్వారా దక్షిణాది సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన వేద్విక, అనంతరం 'స్పార్క్', 'మధుర' వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. తన పాత్రలకు తగ్గట్టుగా నటిస్తూ యువ నటిగా గుర్తింపు తెచ్చుకుంటోంది. 2026లో విడుదల కానున్న 'హరుడు' చిత్రంలో ఆమెకు కీలకమైన పాత్ర లభించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమాలో సుమారు 35 నుంచి 40 నిమిషాల పాటు కనిపించే పాత్రలో ఆమె నటిస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో 'రాజకీయ' అనే రాజకీయ నేపథ్య కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రంతో కన్నడ సినీ పరిశ్రమలోకి కూడా అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. అందం, అభినయం, ఫ్యాషన్ సెన్స్, సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్... ఇలా అన్ని రంగాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్న వేద్విక సోని ప్రస్తుతం యువతలో మంచి క్రేజ్ సంపాదించుకుంది. సోషల్ మీడియాలో ప్రతి కొత్త పోస్టుతో అభిమానులను అలరిస్తూనే, సినీ కెరీర్‌లోనూ ఒక్కో మెట్టు ఎక్కుతూ తన ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తోంది.



# విలన్‌గా నటించాలని ఉంది



హీరో సుమంత్ ప్రధాన పాత్రలో నటించిన క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ “న్యూటన్స్ థర్డ్ లా” జులై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సుమంత్ తన సినీ కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హీరో పాత్రలతో పాటు సపోర్టింగ్ రోల్స్, ప్రతినాయక పాత్రల్లోనూ నటించాలని తనకు చాలా కాలంగా కోరిక ఉందని వెల్లడించారు.సుమంత్ మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే ఒక బలమైన విలన్ పాత్ర చేయాలని అనుకుంటున్నానని, అయితే ఇప్పటివరకు అలాంటి అవకాశం రాలేదని చెప్పారు. ఈ కోరికను చాలాసార్లు దర్శకులు, నిర్మాతల వద్ద ప్రస్తావించినా ఎవరూ తనను ఆ కోణంలో చూడలేదని నవ్వుతూ వ్యాఖ్యానించారు. చాలామంది ఇప్పటికీ తనను ‘గోదావరి’ సినిమాలోని శ్రీరామచంద్ర పాత్రతోనే గుర్తిస్తున్నారని, అయితే అలాంటి పాత్రలకే పరిమితం కావాలని తాను అనుకోవడం లేదని సుమంత్ స్పష్టం చేశారు. నటుడిగా అన్ని రకాల పాత్రల్లో తన ప్రతిభను చూపించాలని ఉందని, ప్రేక్షకులు తనలోని మరో కోణాన్ని కూడా చూడాలని కోరుకుంటున్నానని చెప్పారు. ‘సీతారామం’ సినిమా తర్వాత కొన్ని సపోర్టింగ్ పాత్రలు వచ్చినప్పటికీ, నిజంగా సవాల్ విసిరే పాత్రలు మాత్రం రాలేదని ఆయన తెలిపారు. ఆశ్చర్యకరంగా ఇప్పటికీ తనకు ఎక్కువగా హీరో పాత్రల ఆఫర్లే వస్తున్నాయని చెప్పారు. కథకు బలం చేకూర్చే కీలక సహాయ పాత్రలు, బలమైన విలన్ పాత్రలు వస్తే తప్పకుండా నటిస్తానని స్పష్టం చేశారు. తనకు హీరో పాత్రలతో పాటు ప్రతినాయకుడి పాత్రల్లో కూడా నటించాలనే ఆసక్తి ఉందని సుమంత్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక జులై 31న విడుదల కానున్న “న్యూటన్స్ థర్డ్ లా” సినిమాలో ఆయన నటన ఎలా ఉంటుందనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.





## ఒక్కో ఫొటోలో గ్లామర్ మ్యాజిక్..

# దిశా పటానీ కొత్త లుక్ వైరల్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటానీ మరోసారి తన స్టైలిష్ లుక్‌తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. గ్లామర్, ఫిట్‌నెస్, ఫ్యాషన్ సెన్స్‌కు పెట్టింది పేరైన ఈ భామ తాజాగా షేర్ చేసిన ఫొటోలు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మెటాలిక్ అవుట్‌ఫిట్‌లో ఆమె కనిపించిన తీరు అభిమానులను ఫిదా చేస్తోంది.'ఎమ్.ఎస్. ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీ' సినిమాతో బాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగుపెట్టిన దిశా తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు సంపాదించింది. ఆ తర్వాత వరుస అవకాశాలు అందిపుచ్చుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. యాక్షన్, డ్యాన్స్, గ్లామర్‌తో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను ఏర్పరుచుకున్న ఆమె 'కల్కి 2898 ఏడీ'లో రాక్సీ పాత్రతో పాటు 'కంగువ' చిత్రంలోనూ తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.తాజాగా దిశా తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్న బిహైండ్ ది సీన్స్ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. మెరిసే మెటాలిక్ మినీ డ్రెస్‌లో ఆమె ఎంతో స్టైలిష్‌గా కనిపించింది. ఆధునిక డిజైన్‌తో రూపొందిన ఈ అవుట్‌ఫిట్‌కు సింపుల్ మేకప్, వేవీ హెయిర్‌స్టైల్‌ను జత చేయడంతో ఆమె లుక్ మరింత ఆకర్షణీయంగా మారింది. ప్రతి ఫొటోలోనూ కాన్ఫిడెన్స్‌తో ఇచ్చిన పోజులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫొటోలు త్వరలో విడుదల కానున్న మల్టీస్టారర్ చిత్రం 'వెల్కమ్ టు ది జంగిల్'లోని 'క్యూన్' మ్యూజిక్ వీడియో షూటింగ్ సందర్భంగా తీసినవిగా తెలుస్తోంది. పాతకాలపు టెలివిజన్ సెట్లు, స్టైలిష్ బ్యాక్‌డ్రాప్, లెదర్ చైర్‌తో రూపొందించిన సెట్లో దిశా ఇచ్చిన పోజులు ఫొటోషూట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సోషల్ మీడియాలో ఈ ఫొటోలు పోస్ట్ చేసిన కొద్ది గంటల్లోనే లక్షలాది లైక్‌లు, వేలాది కామెంట్లు వచ్చాయి. "గార్జియస్", "స్టన్నింగ్", "క్వీన్ ఆఫ్ గ్లామర్", "ప్రతి ఫ్రేమ్ ఓ మాస్టర్‌పీస్" అంటూ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే దిశా పటానీ ప్రస్తుతం పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో బిజీగా ఉంది. యాక్షన్, కమర్షియల్, గ్లామర్ పాత్రల్లో సమానంగా రాణిస్తూ తన మార్కెట్‌ను మరింత విస్తరించుకుంటోంది. మరోవైపు ఫిట్‌నెస్, ఫ్యాషన్, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ యువతలో తన క్రేజ్‌ను మరింత పెంచుకుంటోంది. అందం, స్టైల్, ఫిట్‌నెస్, గ్లామర్... ఇలా ప్రతి అంశంలోనూ తన ప్రత్యేకతను చాటుకుంటున్న దిశా పటానీ, ప్రతి కొత్త ఫొటోషూట్‌తో అభిమానులను అలరిస్తూ సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేస్తోంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ లుక్స్ మరోసారి ఆమె ఫ్యాషన్ ఐకాన్ అనే గుర్తింపును మరింత బలపరిచాయి.

## 83 ఏళ్లలోనూ

# అదే జోష్..

**కేబీసీతో మరోసారి అలరించనున్న అమితాబ్**

బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ మరోసారి తన అపారమైన ఎనర్జీతో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. 83 ఏళ్ల వయసులోనూ అదే ఉత్సాహం, అదే అంకితభావంతో సినిమాలు, టెలివిజన్ షోలు చేస్తూ యువతకు సైతం స్ఫూర్తిగా నిలుస్తున్నారు. నటుడిగా, హోస్ట్‌గా దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన ఇప్పటికీ భారతీయ టెలివిజన్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన వ్యాఖ్యాతగా కొనసాగుతున్నారు.

హిందీ సినిమా షెహన్‌షాగా గుర్తింపు పొందిన అమితాబ్ బచ్చన్ ఒకవైపు విభిన్నమైన పాత్రలతో వెండితెరపై మెప్పిస్తుండగా, మరోవైపు 'కౌన్ బనేగా కరోడ్‌పతి' (కేబీసీ) షోకు హోస్ట్‌గా తనదైన శైలిలో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఆయన మాటతీరు, హాస్య చతురత, పోటీదారులతో వ్యవహరించే విధానం కేబీసీ విజయానికి ప్రధాన బలంగా నిలిచాయి. జీవితంలో ఎన్నో ఆరోగ్య సమస్యలు, శస్త్రచికిత్సలు ఎదురైనా అమితాబ్ ఎప్పుడూ వెనకడుగు వేయలేదు. క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, సరైన ఆహార నియమాలు, నిత్య వ్యాయామం కారణంగానే ఈ వయసులోనూ ఆయన చురుకుగా ఉంటున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం దేశంలోని పలు భాషల్లో స్టార్ హీరోలు రియాలిటీ షోలకు వ్యాఖ్యాతలుగా వ్యవహరిస్తున్నారు. తెలుగు బిగ్‌బాస్‌కు నాగార్జున, హిందీ బిగ్‌బాస్‌కు సల్మాన్ ఖాన్, మలయాళంలో మోహన్‌లాల్, కన్నడలో కిచ్చా సుదీప్ హోస్ట్‌లుగా కొనసాగుతున్నప్పటికీ, వయసులో అందరికంటే పెద్దవారైన అమితాబ్ బచ్చన్ అదే ఉత్సాహంతో షోను నడిపించడం విశేషంగా చెప్పుకుంటున్నారు. ఇక కేబీసీ కొత్త సీజన్‌కు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. త్వరలో ప్రారంభం కానున్న 'కౌన్ బనేగా కరోడ్‌పతి 18' కోసం అమితాబ్ ఇప్పటికే షూటింగ్‌కు సిద్ధమయ్యారు. ప్రీ-ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే అసలు షూటింగ్ ప్రారంభం కానుందని ఆయన తన బ్లాగ్ ద్వారా వెల్లడించారు. గురుపౌర్ణమి సందర్భంగా అభిమానులు తెలిపిన శుభాకాంక్షలకు కృతజ్ఞతలు తెలుపుతూ సెట్స్‌లోని కొన్ని బిహైండ్ ది సీన్స్ ఫొటోలను కూడా పంచుకున్నారు. "ఫైనల్ మాక్ షూట్స్ పూర్తయ్యాయి... ఇప్పుడు ప్రేక్షకుల ముందే అసలు పరీక్ష మొదలవుతుంది" అంటూ అమితాబ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే ఈసారి కేబీసీ మరింత ఆసక్తికరంగా ఉండబోతుందని, "ఈసారి కొంచెం ఎక్కువగానే ఆలోచించాల్సి ఉంటుంది" అంటూ అభిమానుల్లో ఉత్కంఠను పెంచారు. ప్రపంచ ప్రఖ్యాత గేమ్ షో 'హూ వాంట్స్ టు బి ఎ మిలియనీర్?' ఆధారంగా రూపొందిన కేబీసీ కార్యక్రమానికి మూడో సీజన్‌లో మాత్రమే షారుఖ్ ఖాన్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా, మిగతా అన్ని సీజన్లను అమితాబ్ బచ్చనే విజయవంతంగా నడిపించారు. దీంతో కేబీసీ అంటే అమితాబ్, అమితాబ్ అంటే కేబీసీ అనే స్థాయిలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది. ఆగస్టు 10 నుంచి సోనీ ఎంటర్‌టైన్‌మెంట్ టెలివిజన్‌లో కేబీసీ 18 ప్రసారం కానుంది. ఈ సీజన్‌పైనా ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వయసు కేవలం సంఖ్య మాత్రమేనని తన జీవితంతో నిరూపిస్తున్న అమితాబ్ బచ్చన్... నేటికీ అదే గంభీరమైన స్వరం, అదే ఆత్మవిశ్వాసం, అదే చిరునవ్వుతో కోట్లాది మంది అభిమానులను అలరిస్తూనే ఉన్నారు. నటుడిగా, వ్యాఖ్యాతగా, వ్యక్తిత్వంతోనూ తరతరాలకు ఆదర్శంగా నిలుస్తున్న ఆయన నిజంగానే భారతీయ సినీ పరిశ్రమకు చిరస్థాయి లెజెండ్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, PRINTED AT 19-12-458, BAIRAGIPATTEDA, TIRUPATHI - 517501, A.P., REGD NO : APTEL/2014/58382. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com. PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034